# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక CONTACT 9948686969 9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 గురువారం 13 ఫిబ్రవరి 2025 Digital Edition


## వాట్సాప్‌లో తిరుమల శ్రీవారి దర్శనం బుకింగ్స్

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ 'మన మిత్ర' కార్యక్రమం కింద మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందులో విజయవాడలోని దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం, శ్రీకాళహస్తి, సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల వంటి ఆలయాల సేవలు కూడా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించడం మొదలుపెట్టింది. 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్కారు ఈ సేవలను మరింతగా విస్తరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా తిరుమల శ్రీవారి దర్శనం బుకింగ్స్ సేవలను కూడా అందుబాటులోకి తెస్తోంది.



# మూడు ఎకరాల వరకు రైతు భరోసా

ప్రజా గొంతుక డెస్క్ రైతాంగానికి మూడు ఎకరాల వరకు రైతు భరోసా నిధులను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 9,56,422 మంది రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.1,230.98 కోట్లు విడుదల అయ్యాయి.అంతే కాకుండా రెండు ఎకరాలలోపు ఉన్న రైతుల రికార్డులను అప్‌డేట్ చేసి మరో 56,898 మంది రైతుల ఖాతాలలో రూ.38.34 కోట్లు జమచేసింది. దీంతో మొత్తంగా మూడు విడుతలు కలిపి 44,82,265 మంది రైతులకు ఉన్న దాదాపు 58.13 లక్షల ఎకరాలకు సంబంధించి రూ.3487.82 కోటు వారివారి బ్యాంకుల ఖాతాలకు ప్రభుత్వం అందజేసింది.ఇప్పటి వరకు రైతు బరోసా కింద కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విడుదల చేసిన నిధులను రైతన్నలు వారి వ్యవసాయ పెట్టబడుల అవసరాలను వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మిగతా వారందరికి త్వరలోనే రైతు బరోసా నిధులు అందిస్తామని వెల్లడించారు.




## తెలంగాణలో మళ్లీ కులగణన..






ప్రజా గొంతుక డెస్క్ మరోసారి కులగణన చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించుకుంది. కులగణన సర్వేలో పాల్గొనని 3.1శాతం వారి కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మళ్లీ కులగణ సర్వే నిర్వహించనున్నామని బుధవారం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారుదీంతో రాష్ట్రంలో స్థానికి ఎన్నికలు వాయిదా పడనున్నాయి.కొందరు ఉద్దేశపూర్వకంగానే సర్వేలో వివరాలు వెల్లడించలేదని ఉపముఖ్యమంత్రి మీడియా సమావేశంలో అన్నారు. కులగణనలో బీసీల లెక్కలు తప్పుగా చూపించారని ప్రతిపక్షాలు, బీసీ సంఘాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో చేసిన సర్వేతో పోల్చుకుంటే వెనుకబడిన తరగతుల జనాభా రాష్ట్రంలో 10 శాతం తగ్గడమేంటని ప్రతిపక్షాలు, బీసీ సంఘాలు ప్రభుత్వాన్ని నిలదీశాయి. ఈ అంశంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కులగణన సర్వేలో 96 శాతం కుటుంబాలు పాల్గొన్నాయని.. మిగిలినవారు ఈసారి కులగణన సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజలను కోరారు.

## ఏపీలో కొత్త పాస్ పుస్తకాలు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఏప్రిల్ 1 నుంచి పంపిణీచేయాలని రెవెన్యూ శాఖ నిర్ణయించింది.మార్చి నాటికి సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు తొలగించాలని కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త పాస్ పుస్తకాలను ఉచితంగానే రైతులకు అందించనున్నారు. భూముల రీసర్వే జరిగిన 8,680 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పేరిట ఇచ్చిన పాసుపుస్తకాలను వెనక్కి తీసుకొని, వాటిస్థానంలో కొత్తగా ముద్రించిన పుస్తకాలను ఇవ్వనుంది.

## రాజ్యసభకు కమల్ హాసన్.!





ప్రజా గొంతుక డెస్క్ తమిళ సూపర్ స్టార్, నటుడు, రాజకీయ నాయకుడు కమల్ హాసన్ ను రాజ్యసభకు నామినేట్ చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రం నుంచి డీఎంకే పార్టీ కమల్ ను పెద్దల సభకు నామినేట్ చేస్తుందని సమాచారం.జూలైలో రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి.ఈ ప్రచారం తెరపైకి రావడానికి కారణం లేకపోలేదు. తమిళనాడు మంత్రి పీకే శేఖర్ బాబు బుధవారం కమల్ ఇంటికి వెళ్లారు. కమల్ ను కలిశారు. ఆయనతో మాట్లాడారు. మీకు రాజ్యసభ సీటు కన్ ఫర్మ్ చేసినట్లు చెప్పారట.డీఎంకేతో ఒప్పందం మేరకు కమల్ హాసన్ పార్టీ మక్కల్ నీది మయ్యం 2024 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైపై కోయంబత్తూరు నుంచి పోటీ చేయాలని కమల్ అనుకున్నారు. అయితే, డీఎంకే నుంచి వచ్చిన విజ్ఞప్తితో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. అదే సమయంలో రాజ్యసభ సీటు ఇస్తామని కమల్ కు డీఎంకే నుంచి ఆఫర్ వచ్చింది. అది కూడా ఆ రాజ్యసభ సీటు కమల్ కు మాత్రమే ఇస్తామని చెప్పిందట.

## చిరంజీవిపై కేఏ పాల్ ఫైర్!

ప్రజా గొంతుక డెస్క్ రాజకీయాలకు దూరంగా ఉంటానని చెప్పారు. ఆయన వ్యాఖ్యలపై కే.ఏ పాల్ రియాక్ట్ అయ్యారు. 70 ఏళ్ల వయసున్న చిరంజీవి మతి తప్పిందా? లేక ఇదేమైనా కొత్త వేషమా అని అన్నారు.ప్రజా రాజ్యమే జనసేనగా ఆవిర్భవించిందన్న చిరంజీవి.. పూటకో స్టేట్మెంట్ ఇస్తున్నారని మండిపడ్డారు. పవన్, చిరంజీవి బీజేపీలో చేరుతారని తాను ఎప్పుడో చెప్పానన్నారు. పవన్ కళ్యాణ్ డ్రామాలో చంద్రబాబు మోసపోయారని పేర్కొన్నారు. పవన్ని నమ్మి చంద్రబాబు తన కొడుకుకే అన్యాయం చేస్తున్నారు అని తెలిపారు.





# అంగరంగ వైభవంగా విశ్వేశ్వర స్వామి కళ్యాణం.

**ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్**





శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంట లో 86వ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామికళ్యాణము వేద మంత్రోత్సవాల మధ్య ఆలయ అర్చకులు మండల లేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఆలయ ట్రస్టీయులు కొండూరు కుటుంబ సభ్యులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని నేత్రపర్వంగా వీక్షించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కొండూరు కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నపూర్ణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో కళ్యాణము మరియు మహా అన్న ప్రసాదం అందజేయడం జరిగింది. అదేవిధంగా తేదీ 14.02.25 శుక్రవారం రోజున అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి ఊరేగింపు చిన్నరథంలో జమ్మికుంట పురవీధుల మీదుగా తపస్వి డాన్స్ అకాడమీ శ్వేతా బృందం మరియు భవాని భజన మండలి జమ్మికుంట వారిచే కోలాటాలు మరియు నాట్యాలతో ఊరేగింపు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి భక్తుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నపూర్ణ సేవాసమితి వారు తెలపడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో.
# రాష్ట్ర అధ్యక్షులు పాయం.

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం.వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ బరిలో ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాయం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు గడుస్తునా ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసుల జీవన విధాన శైలి అభివృద్ధి ఏమాత్రం మెరుగుపడలేదని ఆదివాసీలు ఓట్లు వేసి చట్టసభల్లోకి ప్రజాప్రతినిధులను పంపిస్తున్న ఆదివాసీలకు ఈ 76 ఏళ్ల కాలంలో ఒరిగింది ఏమీ లేదని ఇంకా ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలలో రోడ్డు మంచినీరు కరెంటు ఇంకా అనేక మౌలిక సమస్యలు కొట్టుమిట్టాడుతునే ఉన్నాయని అన్నారు. ఏజెన్సీలో ఇంకా పోడు భూముల సమస్యలు పరిష్కారం కావడం లేదని పెండింగ్ లో ఉన్న అనేక భూమి సమస్యలు ఉన్నాయని అందువలన స్థానిక సంస్థల ఎన్నికలలో గోండ్వానా సంక్షేమ పరిషత్ తరపున అభ్యర్థులు బరిలో ఉంటారని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్ప. ప్రకాష్ బీరబోయిన శేఖర్ తోలం రామకృష్ణ కారం. రాజశేఖర్ సరేం. సాయి కిరణ్ పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తెలంగాణరాష్ట్ర జాయింట్ సెక్రటరిగా

## చవ్వాకుల వెంకట రామరాజు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా :ఫిబ్రవరి: 12ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తెలంగాణరాష్ట్ర జాయింట్ సెక్రటరిగా అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ (పేరూరు) వాస్తవ్యులు చవ్వాకుల వెంకట రామరాజుని నియమిస్తు ఆ ప్రెసిడెంట్ ఇండియా చాప్టర్షేక్ గౌస్ చేతుల మీదుగా నియానుక పత్రంఅందుకోవడం జరిగింది, దీనికి చవ్వాకుల వెంకటరామరాజు గాను మాట్లాడుతుఐ హెచ్ ఆర్ సి ప్రెసిడెంట్ కు కృతజ్ఞతలు తెలుపుతూఈ సంఘం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.





International
Human Rights Commission
The World's Largest International Human Rights Organization
ID CARD NO: IHRC/IND/TS/14

Name : CH. VENKATRAMA RAJU
Designation : Telangana State Joint Secretary
Date of Birth : 03-10-1975
Date of Issue : 01-02-2025
Expiry Date : 31-12-2025

Issued by Co-founder & Secretary General- IHRC


* This holder of this ID card is entitled to act as part of IHRC, The organization is not responsible for any illegal usage and misuse of the ID card. If the card is used illegally and the allegation are proved his or her membership will be discarded.



# దంతాన్ పల్లిలో వెంకటరామిరెడ్డి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 12 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కుల్ల భూపతి అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగింది. గ్రామస్తుల ద్వారా మన ప్రియతమ నాయకుడు ఆపద్బాంధవుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి కి గ్రామస్తులు చెప్పడం జరిగింది వారి కుటుంబానికి వారి తమ్ముడు చింతల లక్ష్మారెడ్డి అన్నగారి చేతుల మీదుగా వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజేంద్రుల నర్సింలు,గొల్ల నాగేందర్,గొల్ల యాదగిరి,గొల్ల గణేష,నాంచారి ప్రకాష్,కుల్ల సిద్దులు,శివ,సురేష గ్రామస్తులు గెడ్డి నాగరాజు. తదితరులు పాల్గొనడం జరిగింది.




# విద్యా రంగ సమస్యలు పరిష్కరించే

## వరకు పోరాడుతాంఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లు నల్లబెల్లి జగదీష్- కోరే రమేష్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:12 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు భారత విద్యార్థి ఫెడరేషన్ కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, మరియు వ్యవసాయ కార్మిక సంగం జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు కోటేష్ మహాసభకు ముఖ్యఅతిథిలు గా హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలకి సొంత భవనం లేక విద్యార్థులు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారు అయినా కానీ కడుతున్నామని కాలయాపన చేస్తున్నారు కానీ విద్యార్థులకు సొంత భవనం అందించలేదు బీసీ బాయ్స్ హాస్టల్ కి కూడా సొంత భవనం లేక అద్దె భవనంలో ఉంటున్న పరిస్థితి నెలకొంది వీరికి వెంటనే సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలి అధికారంలోకి రాకముందుకు రేవంత్ సర్కార్ విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పిన ముఖ్యమంత్రి కనీసం ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోమద్యం శాఖ మంత్రి వున్నాడు కాని విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపురించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదర్శ పాఠశాలలో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని గత ప్రభుత్వం గొప్పలు చెప్పి పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందిస్తామని చెప్పి మర్చిపోయిందని అందుకనే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని చెప్పేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈనెల 19 ,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శి లను ఎన్నుకున్నారు మండల అధ్యక్షులు గా రాకేష్ కార్యదర్శి గా పవన్ ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా దత్తు,తేజ,దివ్య,కీర్తన కార్యదర్శులు గా నవీన్, అధ్యక్షులు గా సై ఎన్నుకోవడం జరిగింది , వర్షిత్,అంజి,శివ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,మాజీ

## డిసిసి అధ్యక్షులు కేయం ప్రతాప్ గౌడ్ లతో మర్యాద పూర్వక కలయిక..

# చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్నూతనంగా ఏర్పడ్డ చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గం బుధవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్,రంగారెడ్డి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు కేయం ప్రతాప్ గౌడ్ లను వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు..నియోజకవర్గంలో అన్ని సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయ్ గుప్తా ,ఉపాధ్యక్షులు జూలూరి వీరేంధర్ గుప్తా ,గోపారపు శ్రీనివాస్ గుప్తా ,ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్తా ,కోశాధికారి ఇల్లందుల కృష్ణ కుమార్ గుప్తా, సలహాదారులు శివశంకర్ గుప్తా , నారాయణ ప్రసాద్ గుప్తా ,సత్య ప్రసాద్,సిద్ధి రాములు గుప్తా ,భద్రయ్య గుప్తా ,రాజయ్య,నాంపల్లి విజయ్ కుమార్ గుప్తా , యెర్రం రమేష్ గుప్తా , శ్రీరామ్ రమేష్ గుప్తా ,గోపారపు మురళీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# కొండారెడ్డిపల్లిలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా




బ్యూరో కొండారెడ్డిపల్లి గ్రామంలోని గుట్టపై శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కానం ప్రేమ్ కుమార్ గౌడ్ భక్తులకు ఆహ్వానం పలికారు."స్వామివారి కృప అందరికీ ఉండాలని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని కోరుకుంటున్నాను" అని ఆయన తెలిపారు. ఈ మహోత్సవాల్లో .భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారి ఆశీస్సులను పొందాలని ఆలయ కమిటీ అందరికీ ఆహ్వానం తెలియజేస్తోంది



# టీ యు జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా భోగే పద్మ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గాజుల శ్రీనివాస్..

హైదరాబాద్ ఫిబ్రవరి 12 ప్రజా గొంతుక డెస్క్.

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కరీంనగర్ కు చెందిన. భోగే పద్మను. గాజుల శ్రీనివాస్ గౌడ్ ను జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా.నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి బుధవారం ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా ఆర్గనైజింగ్ సెక్రటరీగా.ఎంపిక చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు సుల్తానా యాదగిరి సెక్రటరీ అండ్ జనరల్ ప్రపోల్ రామ్ రెడ్డి. చంద్రన్న ప్రసాదులకు కృతజ్ఞత తెలిపారు

# శివ స్వాముల జ్యోతిర్లింగ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



రాజీవ్ గాంధీ నగర్ నల్లగుట్టలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహెూత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ మహెూత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, “సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి” అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఏరువ శంకరయ్య, నాయకులు ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, ఫిరోజ్, చిన్న చౌదరి, బద్రి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న... గణపురం మహేందర్

బీజేవైఎం మహేశ్వరం మండలం వైస్ ప్రెసిడెంట్ గణపురం మహేందర్
ప్రజా గొంతుక ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన ఘనపురం మహేందర్ నేడు సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా... అమ్మవారిని దర్శించుకొని అనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. గణపురం మహేంద్ర తో పాటు.... రాజేంద్రనగర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేటర్ సురేష్ గౌడ్, బూర్గుల నవీన్ కుమార్, కుండే వెంకటేష్, యాదగిరి రాజు, సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది



# మహేశ్వరం మండల కురుమ సంఘం యూత్ అధ్యక్షులుగా కుండే సురేష్ కుమార్

పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుండే.సురేష్ కుమార్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కురుమ సంఘం అధ్యక్షులుగా నూతన పోల్కం బాలయ్య నీ నియమించడం జరిగింది ఈరోజు మహేశ్వరం మండల కురుమ సంఘం యూత్ అధ్యక్షునిగా పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన కుండే సురేష్ ని నియమించడం జరిగింది కుండే సురేష్ మాట్లాడుతూ..... నాపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అన్ని గ్రామాలలో కురుమ సంఘం కమిటీలు వేస్తాను అలాగే కురుమ యువత అన్ని రాజకీయ రంగాలలో రాణించాలని తెలియజేశారు. యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.... విచ్చేసిన స్టేట్ జనరల్ సెక్రెటరీ సంపత్ కుమార్, మహేశ్వరం మండల నూతన అధ్యక్షులు పోల్కం బాలయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కుండే.వెంకటేష్, మాజీ అధ్యక్షులు రాయప్ప ఉపాధ్యక్షులు.. ముత్యం, పాండు, కుండే యాదయ్య, ప్రధాన కార్యదర్శి కడాల భాస్కర్, మిగతా సభ్యులు. సురేష్, రాజు, మల్లేష్, సురేష్, మహేష్, తదితర నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. కుండే సురేష్ కుమార్ మాట్లాడుతూ...... రిజర్వేషన్ ఖరారు అయిన వెంటనే సర్పంచ్ బరిలో నేను సైతం ఉంటాను అని తెలియజేయడం జరిగింది

# ప్రజలు ఆశీర్వదిస్తే...... సర్పంచ్ మరియు ఎంపీటీసీ బరిలో ఉంటాను కుమ్మెర వంశీకృష్ణారెడ్డి

పెద్దపులి నాగారం గ్రామంలో రోజురోజుకు వేడెక్కుతున్న రాజకీయాలు
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి. శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... సర్పంచ్... లేదా ఎంపిటిసి బరిలో నేను సైతం అంటూ... కుమ్మెర వంశీకృష్ణారెడ్డి, తెలియజేశారు. గ్రామ ప్రజలందరికీ ముఖ్య గమనిక:ు గ్రామంలో మహిళలకు ఆడ కూతురు పుట్టినట్లయితే 20వేల రూపాయలు తక్షణమే అందజేస్తాను. పేదింటి కుటుంబ ఆడబిడ్డల పెళ్లిలకు పుస్తెమెట్టలతో పాటు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తాను ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇంట్లో పరిస్థితులను బట్టి సంవత్సరానికి 50వేల రూపాయలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాను. క్రీడాకారులకు ప్రతి సంవత్సరానికి లక్ష రూపాయల చొప్పున అందజేస్తానని తెలియపరిచారు. ముఖ్యంగా అనివార్య కారణాలవల్ల ఇంట్లో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాళ్లను తక్షణమే ఆదుకుంటాను. అంటూ రాజకీయాన్ని ఘాటుగా ఓ మలుపు తిప్పుతున్న వంశీకృష్ణారెడ్డి, ఎస్సీ కమ్యూనిటీ హాల్లో అన్న సమస్యలు మొత్తం తీర్చేస్తాను గ్రామంలో ఉన్న ఇతర సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాను అని తెలియజేశారు

# రికవరీ అయిన ఏడు సెల్ ఫోన్లు అందజేత..

ప్రజాగొంతుక (న్యూస్ పాపన్నపేట)

ఎక్కడైనా సెల్ ఫోన్ పోయినా, చోరీకి గురైన వెంటనే స్థానిక ఠాణాలో తక్షణం ఫిర్యాదు చేయాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఇటీవల వివిధ ప్రాంతాలలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఏడుగురు బాధితులకు సీఈఐఆర్ వెబ్ సైట్ ద్వారా రికవరీ చేసినట్లు తెలిపారు.బుధవారం వారికి ఠాణాలో ఏడు సెల్ ఫోన్లు అందజేశారు.సీఈఐఆర్ ద్వారా ఇప్పటి వరకు చాలా ఫోన్లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు.ఫోన్ పోయినా వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయాలని సూచించారు.కానిస్టేబుళ్లు దుర్గాప్రసాద్, ప్రవీణ్, కిషన్, తదితరులున్నారు.

బుధవారం అనగా తేదీ 12/02/2025 నాడు పాపన్నపేట %ఖూ% పోలీసు వారు

7 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగింది.

1) గూడెపు జీవరత్నయ కొడుపాక గ్రామం.

2) పట్లోళ్ల అభినమ్‌కొడపాక గ్రామం.

3) అట్కరి సాయిబాబా రావుఎల్లాపూర్ గ్రామం.

4) దూదేకుల షాదుల్లా నార్సింగి గ్రామం.

5) కే. వెంకటనరసింహ గౌడ్ రంగంపేట గ్రామం కొల్చారం మండలం. 6) చింతల గోపాల్‌యూసుఫ్ పేట గ్రామం.

7) పి. శేషాగౌడ్ చిన్నఘణపుర్ గ్రామం కొల్చారం మండలం.




# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మైలార్‌దేవరపల్లి ఫ్లైఓవర్ ఆర్‌యుబి నిర్మాణానికి నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో హైదరాబాద్, ఫిబ్రవరి 12:



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించే మైలార్‌దేవరపల్లి ఫ్లైఓవర్ మరియు రైల్వే అండర్ బ్రిడ్జిలు (ఆర్యూబిఎస్ ) నిర్మాణానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈ ప్రాజెక్టుల నిధుల మంజూరుకు సీఎం దృష్టిని ఆకర్షించారు.మైలార్‌దేవరపల్లి - దుర్గానగర్ రోడ్ లో తీవ్ర ట్రాఫిక్ సమస్య వాహనదారులు 30-40 నిమిషాలు ట్రాఫిక్‌లో ఇరుక్కోవడం,గత ప్రభుత్వంలో 259 కోట్లు మంజూరైనప్పటికీ, నిధులు విడుదల కాలేదు,ఈ సమస్యను సీరియస్‌గా పరిగణించిన సీఎం రేవంత్ రెడ్డి, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ట్రాఫిక్ సమస్యల నుంచి ఉపశమనం,ప్రయాణ సమయం గణనీయంగా తగ్గింపు,రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఊతమివ్వడం,ఈ ప్రాజెక్ట్ త్వరగా ప్రారంభమై పూర్తవుతుందని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాచల దేవస్థానం రామరాజు గుర్తించింది ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

శ్రీరామనవమి నాడు భద్రాచల



సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన వడ్లు (గోటి తలంబ్రాలు) మాత్రమే వాడుతారు. ఇందులో పాల్గొనే అవకాశం భద్రాచల దేవస్థానం వారు గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థకు 250కిలోల గోటి తలంబ్రాలు ప్రకటించడం అభినందనీయమని బుధవారం నాడు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 26 సంవత్సరాల కృషి, పట్టుదలను గ్రహించిన భద్రాచల దేవస్థానం ముచ్చటగా మూడోసారి గోటి తలంబ్రాల్లో పాల్గొనే అవకాషాన్ని అందించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. భద్రాచల దేవస్థానం పలుమార్లు మరో భక్త రామదాసుగా సన్మానించిన కీర్తించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నారు.

# 93 లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ

ఐటి,పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



రాష్ట్రంలోని 93లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధిలోకి తీసుకురానున్నట్టు ఐటి,పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభించినట్టు బుధవారం నాడు సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిటలైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృందం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి(రంగారెడ్డి జిల్లా), మద్దూర్(నారాయణ్ పేట),సంగుపేట (సంగారెడ్డి),అడవి శ్రీరాంపూర్(పెద్దపల్లి), గ్రామాల్లో ఇంటర్నెట్ కనిక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన ప్రయోజనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్టు వైజంతీ దేశాయ్,కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం వెల్లడించింది. మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టివిటీ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఐటి,పరిశ్రమల శ్రీధర్ బాబు వారికి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 32వేల కిమీ పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబుల్ ను ఏర్పాటు చేసినట్టు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా,టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్,ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా, అరుణ్ శర్మ, స్యూ సంజ్ ఎంగ్, తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల

**ప్రజా గొంతుక జనవరి ఫిబ్రవరి 12 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ**




విచారణ అంతా గోప్యం పాఠశాల అభివృద్ధి పేరిట కొండమల్లేపల్లి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థుల కాస్మోటిక్ చార్జీల నుండి, విద్యార్థులు తల్లిదండ్రుల నుండి భారీగా డబ్బులు వసూలు చేసిందన్న ఆరోపణలపై బీసీ గురుకుల పాఠశాలల ఆర్ సి ఓ స్వప్న మంగళవారం పాఠశాలకు వచ్చి రహస్య విచారణ జరిపారు. విద్యార్థుల నుండి ప్రిన్సిపల్ అక్రమంగా డబ్బులు వసూలు చేయడంతో పాటు, సిబ్బందిని వేధిస్తుందన్న విషయంపై బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ను కాపాడేందుకు ఆర్సిఓ యత్నం.కాస్మోటిక్ చార్జీల నుండి ప్రిన్సిపల్ డబ్బులను వసూలు చేసిందని ఆర్సిఓకు చెప్పిన విద్యార్థులు. పేరెంట్స్ నుండి అభివృద్ధి పేరిట డొనేషన్లు వసూలు చేసినట్లు నిర్ధారణ విచారణ విషయాలను వెల్లడించేందుకు సహకరించని ఆర్సిఓపాఠశాలకు వచ్చిన ఆర్ సిఓ విద్యార్థులను విచారించగా తమ కాస్మోటిక్ చార్జీల నుండి ఉపాధ్యాయులు డబ్బులు వసూలు చేసిన మాట నిజమేనని పలువులు విద్యార్థినిలు చెప్పినట్లు సమాచారం. పాఠశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపల్ పేరెంట్స్ డి ఓ మీటింగ్ పెట్టి పేరెంట్స్ నుండి బలవంతంగా డబ్బులను వసూలు చేసిందని కూడా విద్యార్థినిలు చెప్పినట్లు తెలిసింది. తల్లిదండ్రుల నుండి వసూలు చేసిన డబ్బుల వివరాలను రిజిస్టర్ లో రాశామని ప్రిన్సిపల్ చెప్పగా ఆర్ సి ఓ ఆ రికార్డులను పరిశీలించినట్లు సమాచారం. పాఠశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని ప్రిన్సిపల్ మాటలతో వేధిస్తుండడంతో పాటు తరచూ కారణాలు లేకుండానే మెమోలు జారీ చేస్తున్నారని వస్తున్న ఆరోపణపై ఆమె టీచింగ్, నాన్ టీ చింగ్ సిబ్బందితో మాట్లాడి వివరాలను సేకరించినట్లు తెలిసింది. తమను ప్రిన్సిపాల్ మాటలతో వేధిస్తుండడంతోపాటు మానసికంగా ఇబ్బంది పెడుతుందని స్వీపర్లు ఆర్ సిఓ స్వప్నకు ఫిర్యాదు చేశారు. ఆమె పెట్టే టార్చర్ ను తట్టుకోలేక ఎమ్మెల్యే బాలు నాయక్ ను కలిసి తమగోడును చెప్పిన మాట వాస్తవమేనని స్వీపర్ లు ఆర్ సి ఓ ఎదుట వాపోయారు. పాఠశాలలో జరుగుతున్న విషయాలు బయట కెలా పొక్కుతు న్నాయని, పాఠశాలలో జరిగిన విషయాలు విలేకరులకు ఎలా తెలుస్తున్నాయని ఆమె సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పాఠశాల ప్రిన్సిపల్ పై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసేందుకు ఆర్ సి ఓ వచ్చిందన్న సమాచారం మేరకు పాఠశాల దగ్గరకు వెళ్లిన పలువురు మీడియా ప్రతినిధులను ఆమె పాఠశాలలోకి వచ్చేందుకు అనుమతి ఇవ్వలేదు. విచారణ అనంతరం ఆమె దృష్టికి వచ్చిన వివరాలను తెలుసుకునేందుకు మీడియా ప్రతినిధులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఆర్ సి ఓ ఫోన్ ఎత్తకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తాను చేపట్టిన విచార ణలో బహిర్గతమైన విషయాలను ఉన్నతాధికారులకు సరైన నివేదిక అందిస్తుందో లేక వాస్తవాలను తొక్కి పట్టి ప్రిన్సిపల్ ను కాపాడేందుకు ప్రయత్నిస్తుందేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## కార్మికుల హక్కులకై చలో ఇంద్ర పార్క్

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 12 ఫిబ్రవరి 2025**



తెలంగాణ కార్మిక సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోట రామన్న ఆధ్వర్యంలో కార్మికులు అన్ని రంగాల్లో పనిచేసే షాపింగ్ మాల్, క్రషర్ మిల్లర్, ఇంట్లో పని చేయువారు తోపుడుబండ్లవారు అడ్డ కూలీలు అన్ని రకాల అన్ని రంగాల్లో సినిమా హాస్పిటల్ పని రంగాల్లో పనిచేసే వ్యక్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై పది డిమాండ్లత భారీ స్థాయిలో ఏర్పాటు చేయనున్న కార్మిక సమైక్య సింహ గర్జనకు రావాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ కార్మిక సమైక్య అధ్యక్షులు కన్న కిషోర్ గౌడ్ ఈరోజు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ , తనయుడు ముఠాజై సింహను కలిసి కరపత్రం అందజేసి ఫిబ్రవరి 27వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య ముఖ్యఅతిథిగా రావాలని కోరడం జరిగింది

## వరంగల్ జిల్లా షేర్ సంగి నాగేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు

**ప్రజా గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా ప్రతినిధి(నవీన్):**



నిరంతర ప్రజాసేవకుడు,ఉత్తముడు,మాట తప్పని మడమ తిప్పని అలుపెరుగని శ్రామికుడు,పేదల పెన్నిధి,యూత్ ఐకాన్,యువజన కాంగ్రెస్ నాయకుడు,మన సాక్షి గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్,వరంగల్ జిల్లా,శివనగర్ ముద్దుబిడ్డ సంగి నాగేందర్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయించిన గ్యాదె నవీన్,ఈరా ప్రశాంత్ అనంతరం నాగేందర్ కు హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.మునుముందు వరంగల్ జిల్లా మరియు 35వ డివిజన్ ప్రజల మన్నలను పొంది ఆయురారోగ్యాలతో మనస్ఫూర్తిగా నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుని కోరుకుంటూ ని మంచి కోరే మీ మిత్రులు.

## వరంగల్ జిల్లా షేర్ సంగి నాగేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు

**ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):**



నిరంతర ప్రజాసేవకుడు,ఉత్తముడు,మాట తప్పని మడమ తిప్పని అలుపెరుగని శ్రామికుడు,పేదల పెన్నిధి,యూత్ ఐకాన్,యువజన కాంగ్రెస్ నాయకుడు,మన సాక్షి గొంతుక న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్,వరంగల్ జిల్లా,శివనగర్ ముద్దుబిడ్డ సంగి నాగేందర్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేయించిన గ్యాదె నవీన్,ఈరా ప్రశాంత్ అనంతరం నాగేందర్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.మునుముందు వరంగల్ జిల్లా మరియు 35వ డివిజన్ ప్రజల మన్నలను పొంది ఆయురారోగ్యాలతో మనస్ఫూర్తిగా నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుని కోరుకుంటూ ని మంచి కోరే మీ మిత్రులు.

## టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టఫర్. కు పదోన్నతి

**హైదరాబాద్.ఫిబ్రవరి 12 ప్రజా గొంతుక డెస్క్.**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి. వందలాది బైండోవర్ కేసుల మీద పెట్టుకొని నల్లగొండ జిల్లా జైలులో 29 రోజులు జైలు జీవితం గడిపి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ లో అంచలంచలుగా పనిచేస్తూ మంగళవారం నాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుల్తానా యాదగిరి సెక్రటరీ అండ్ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి చంద్రన్న ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడం జరిగింది. ఈ నియామకం పట్ల సంగిశెట్టి క్రిస్టఫర్ హర్ష వ్యక్తం చేస్తూ నా మీద నమ్మకంతో అతి పెద్ద బాధ్యత అప్పగించినందున వారికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం ఇటు ఉద్యమకాలను కలుపుకుంటూ అటు ప్రభుత్వంతో మధ్యవర్తిగా హక్కుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం పనిచేస్తానని అలాగే ప్రభుత్వం కూడా ఝార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో.ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ప్రోహిబిటెడ్ సమస్య కొరకు వినతి

**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి**

**ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని మహాదేవపురం వెంచర్ వారు 30 సంవత్సరాలనుండి అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారుప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్టేషన్ అండ్ పర్మిషన్ కొరకు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రోహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజలు ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.ఇదే విషయాన్ని బుధవారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రోహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.



## కేజీబీవీ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలి

**కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి అన్నారు.బుధవారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె పరిశీలించారు.విద్యార్థినిలకుఅందుతున్నబోధనా విధానాన్ని,మెనూ పరిశీలించారు.ముందుగా



విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు .అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీల యొక్క లక్ష్యం అని చెప్పారు.విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటిస్తూ,రానున్న ఇంటర్ పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా సిద్ధం కావాలని తెలియజేశారు.వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రమ్మ ఇండ్ల ఎంపిక కొరకు సుడిగాలి పర్యటన చేసిన బోడుప్పల్ మేయర్

**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 12 ఫిబ్రవరి 2025**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డులలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్ గ్యారంటీలో అతి ముఖ్యమైన అంశం ఇందిరమ్మ ఇళ్లు. ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారుల కొరకు బోడుప్పల్ మేయర్ శైలజ సంబంధిత అధికారులతో కలిసిఈరోజు 27 ,28 ,12,13వార్డులలో సుడిగాలి పర్యటన చేశారు. లబ్ధిదారుల ఎంపికలో భాగంగా లబ్ధిదారులతో మాట్లాడి వాళ్లకు సంబంధించిన విషయాలు కనుక్కొని త్వరలో మీకు పట్టాలు అందజేసి మీకు ఇండ్ల నిర్మాణం జరిగే విధంగా సహకరిస్తామన్నారు. అలాగే మధ్యాహ్నం 13వ వార్డులో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి ఆధ్వర్యంలో మేయర్ శైలజ, అధికారులతో కలిసి ఇంద్రమ్మ ఇండ్ల లబ్ధిదారులతో వారి ఇళ్లకు సందర్శించి మాట్లాడడం జరిగింది. ఇల్లు కట్టుకోవడానికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ విడతలో రాని వాళ్ళందరూ అధైర్యపడవద్దని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ అనేది నిరంతరాయంగా జరిగే ప్రక్రియ. కావున పేదవారు అందరూ ఇండ్లు నిర్మించుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు





# పినపాక నియోజకవర్గం లోనే మద్యం బెల్ట్ షాపులను అరికట్టాలి.

ప్రజా గొంతుక న్యూస్

– బూర్గంపాడు, అశ్వాపురం మణుగూరు, పినపాక, కారకగూడెం, మండలాల్లో చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న అమ్మకాలపై చర్యలు తీసుకోవాలి పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వైన్ షాప్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి గుడి, బడి తేడాలేకుండా నిబంధనలకు విరుద్ధంగా కిరణ షాపుల మాటున బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. ఏజన్సీ ప్రాంతంలో దాబా హొటల్ కు అనుమతులు లేనప్పటికీ యదేచ్ఛగా రాత్రి, పగలు అని తేడా లేకుండా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ సామాన్యుడి జీవితాలతో చాలాఘటం ఆడుతూ సిండికేట్ నిర్వాహకులు కోట్లకు పడగలెత్తుతున్నారు. అన్ని రకాల డిపార్ట్ మెంట్ లను తమకున్న రాజకీయ, ఆర్థిక బలంతో మ్యనేజ్ చేస్తూ ఎమ్మార్పీ ధరల కంటే 20 రూపాయల నుండి 30 రూపాయలు వరకు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని రకాల బ్రాండ్ లను వైన్ షాప్ లలో విక్రయించకుండ సిండికేట్ ద్వారా బెల్ట్ షాపులకు తరలించి అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. మద్యం ప్రియుల యొక్క డిమాండ్ ను ఆసరాగా చేసుకుని ఆ బ్రాండ్ లను లభించకుండా చేసి సమయపాలన పాటించకుండా బెల్ట్ షాపుల ద్వారా భారీ మొత్తంలో విక్రయాలు జరిగేలా చేస్తూ ఇటు సామాన్యుని నడ్డి విరుస్తూ అటు ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా మోసం చేస్తూ కోట్లాది రూ./– ల అక్రమ వ్యాపారంతో ఏజెన్సీలో మద్యం సామ్రాజ్యాన్ని నడుపుతున్నారని పేర్కొన్నారు. 5 వ షెడ్యూల్ ఏజన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలను మద్యానికి బానిసలు చేస్తూ వారి యొక్క ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నరని పేర్కొన్నారు. కావున ఈ అక్రమ మద్యం వ్యాపారం చేసే సిండికేట్ దారులపై గ్రామాలలో అక్రమంగా వ్యాపారం నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై సెడి కేట్ యాజమాన్యం పై ఎక్సైజ్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

## మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరణ

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 12 ఫిబ్రవరి 2025



మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్లేస్ కప్ ఆధ్వర్యంల డైరీ ఆవిష్కరణ జరిగినది ఈ కార్యక్రమంలో మేడిపల్లి మేడిపల్లి మండల మీడియా ప్రెస్ ప్రింట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 13 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లెపాక శంకర్ మాట్లాడుతూ మీడియా అనేది మన జీవితంలో ఒక గొప్ప భాగమైపోయింది .ఎక్కడో జరిగిన సంఘటన క్షణాల్లో మనం ముందించడం సమాజంలో జరిగినటువంటి అనేక సంఘటనలకు కళ్ళకు కట్టినట్టు చూపియడం ఈ విధంగా సమాజంలో మీడియా పాత్ర అనేది చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది అని చెప్పవచ్చు. ఇంకా ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ పేస్టు కాలనీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ మీడియా అనేది ఈరోజు ఒక గొప్ప ఆయుధం సమాజాన్ని ప్రభావితం చేసే వాటిలలో మీడియా మొదటిది అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలప్రజా గొంతుక ప్రతినిధి మంచినీళ్ళ శ్రీనివాస్ ,సంయుక్త కార్యదర్శి రమేష్ సీనియర్ జర్నలిస్ట ఎం మల్లేశం తదితరులు పాల్గొనడం జరిగింది

## కేజీబీవీ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో దృఢంగా ఉండాలి

కేజీబీవీల పర్యవేక్షణ అధికారిణి శోభారాణి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :–



బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబీవీ లక్ష్యం, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు, సిబ్బంది పని చేయాలని జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి అన్నారు.బుధవారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె పరిశీలించారు.విద్యార్థినిలకుఅందుతున్నబోధనా విధానాన్ని,మెనూ పరిశీలించారు.ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు .అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కేజీబీవీల యొక్క లక్ష్యం అని చెప్పారు.విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. కేజీబీవీ విద్యార్థులతో ముచ్చటిస్తూ,రానున్న ఇంటర్ పదో తరగతి పరీక్షలకు ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేలా సిద్ధం కావాలని తెలియజేశారు.వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పివిఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని -సిఐటీయు

ప్రజా గొంతుక కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని నెక్సస్ మాల్ లో పివిఆర్ ఐనాక్స్ డ్యూటీ మేనేజర్ మహేందర్ తెలంగాణ సినిమా థియేటర్ ఎంప్లాయిస్ యూనియన్ తరపునుంచి సమస్యల పరిష్కారానికి మెమొరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ.... పివిఆర్ ఐనాక్స్ సినిమా మల్టీప్లెక్స్ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చాలా సమస్యలు యూనియన్ దృష్టికి వచ్చాయని ముఖ్యంగా మహిళలపై పొజిషన్ ఇవ్వడంలో వ్యత్యాసాలు వారి ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారని యూనియన్ కి దృష్టికి రావడం జరిగిందన్నారు.ముఖ్యంగా అతి తక్కువగా మాన్ పవర్ మైంటైన్ చేస్తూ ఉన్న ఎంప్లాయిస్ మీద పని ఒత్తిడికి గురి చేస్తున్నారని కావున ఐనాక్స్ మల్టీప్లెక్స్ యాజమాన్యం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కూకట్పల్లి సిఐటియు యూనియన్ నాయకులు శంకర్ మల్లేష్ తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షుడు ఎన్ మారయ్య రాష్ట్ర కార్యదర్శి అరుణ్ శ్రీనివాస్ రెడ్డి, సతీష్ అశోక్ నరసింహ రాజు, చలం, నాగరాజు, భరత్, శశిధర్ రెడ్డి, మురళి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం లో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కన్వీనర్స్ కట్ల రామచందర్ రెడ్డి మరియు గుడిపూడి రాధాకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు వన్నాల శ్రీరాములు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సంపేట ఎమ్మెల్సీ ఇన్చార్జ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి బైరి మురళి కృష్ణపాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి శ్రీ పులి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించమని ఉపాధ్యాయులను అభ్యర్థించ వలసింది గా కార్యకర్తలను పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో... రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి తడక అశోక్ మరియు సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, వనపర్తి మల్లయ్య నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 379వ రోజు అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన ఐలోని త్రిషాంక్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు ఐలోని రాము – మమత దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు, హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 379వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐలోని కొమురమ్మ, ఐలోని రాము – మమత, ఐలోని శ్రేయాస్, ఐలోని త్రిషాంక్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు



## ఎస్సీ సెల్ జిల్లా నూతన అధ్యక్షుడికి నియామక పత్రం అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నూతంగా నియమితులైన తుల్ల రవి కి నేడు హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు నియామక పత్రం అందజేసి శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యక్ష పదవికి వన్నె తెచ్చే విధంగా కష్టపడి పని చేయాలని సూచలనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలోవర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,దేవస్థాన చైర్మన్ కమ్మగొను ప్రభాకర్ గౌడ్,ఐనవోలు మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్,సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణా రెడ్డి,ఎస్టీ సబ్ రాష్ట్ర నాయకులు రాయాపురం సాంబయ్య,కాంటెస్ట్ జెడ్పీటీసీ పోలేపెల్లి బుచ్చి రెడ్డి,శ్రీపాది సతీష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా నాయకులు పూర్ణ చందర్ నాంపెల్ని యాదగిరి,బరిగల ఏలీయా,తిరుపతి,కర్ర శ్రీనివాస్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.....



ప్రజా గొంతుక



# నీలం కట్టయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం గోపాలపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు నీలం కట్టయ్య సతీమణి నీలం పుష్పలీల ఇటీవల మరణించగా వారి చిత్రపటా0 ముందు శ్రద్ధాంజలి ఘటించి అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ముఖ్యులు, పాల్గొన్నారు,



# కుష్టు వ్యాధి నివారణ వారోత్సవాలు.

వినాయక్ నగర్ యూపిహెచ్సి ఏఎన్ఎం వి. మంగ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-

కుష్టు వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వినాయక్ నగర్ యూపిహెచ్సి ఏఎన్ఎం వి.మంగ తెలిపారు.బుధవారం వాజపేయి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ కుష్టు వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మహాత్మా గాంధీ వర్ధంతిని యాంటీ లిప్ట్ దినోత్సవం గా ప్రతి సంవత్సరం పాటిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి, ఆశ వర్కర్లు ఝాన్సీ, జ్యోతి,స్వరూప,సరిత,యక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో చేరిన మాజీ డీస్పీ గంగాధర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



ఇండిపెండెంట్ గా పోటీ నుంచి విరమణ మెదక్,నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకున్నట్టు ప్రకటించారు. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సెక్రటేరియట్ కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా నాయకులు నూపా భాస్కర్ ప్రజా గొంతుక ఫిబ్రవరి 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండల పరిధిలో ముకమామిడి గ్రామంలో ఈనెల 16వ తారీఖున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టీ యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహా సభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు నూత భాస్కర్ పిలుపునివ్వడం జరిగింది.ఫిబ్రవరి 16 న కొత్తగూడెం ఉర్దూ పక్షన్ హాల్ లో జరిగే సభను విజయవంతం చేయాలని మూకమామిడి గ్రామంలో టియుసిఐ ఆధ్వర్యంలో హమాలి కార్మికులతో కరపత్రాలు కరపత్రాల ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగానూపా భాస్కర్ మాట్లాడుతూ.సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల సవాళ్లను టి యు సి ఐ ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ ఉద్యమిస్తుంది అని అదేవిధంగా జిల్లాలో మున్సిపల్,విద్యుత్,గ్రామపంచాయతీ,హమాలీ,మోటర్,అంగన్వాడి,ఆశ,మిడ్ డై మిల్స్,కె జి బి వి తదితర రంగాల కార్మికులకు సమస్యల కోసం నిరంతరం టి యు సి ఐ తమ వంతు బాధ్యతగా పోరాడుతుందన్నారు కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి,కార్మిక హక్కులపై దాడి చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు గ్రామ కార్యదర్శి పాయం ముత్తయ్య కార్మిక సంఘం నాయకులు పీ నాగేశ్వరావు గట్టి గొర్ల ఐలయ్య బిక్షం కామేష్ రవి వెంకటేష్ ఆంజనేయులు సత్యనారాయణ వెంకటప్పయ్య వినోద్ బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పీపల్ పహాడ్ లో శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలోబుధవారం రోజున ఉదయం 4 గంటలకు వేద పండితులచే నిత్య ఆరాధన హెూమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉదయం 5 గంటలకు శ్రీ రంగనాథ స్వామి వారి రథోత్సవం గ్రామంలోని ప్రధాన విధుల గుండా రావడం జరిగింది.మహిళా భక్తులు స్వామి వారికీ నివాళులతో స్వాగతం పలికి భక్తి శ్రద్దలతో స్వామి వారిని దర్శించుకున్నారు.రథోత్సవం ముందు భక్తులచె ఆట పాటలతో ఘనంగా స్వామి వారి రథోత్సవం నిర్వహించారు.అనంతరం పుష్ప యాగం, మహా పూర్ణహుతి, చక్ర స్నానము శాతుమర్రై తీర్ద గోష్టి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ తొరుపునూరి నర్సింహా, మునుకుంట్ల వెంకటేశం పులనగారి అశ్విన్ ఎర్ర బాలయ్య, నూనె సహదేవ, మాదగోని బాలకృష్ణ దోసపాటి అశోక్ గట్టు మల్లేష్ బద్దం మహేందర్ రెడ్డి బకనగారి శ్రీను, వల్లపు నర్సింహా రోశనగారి మల్లేష్,బకనగారి అశోక్ నందగిరి శేఖర్ నూనె మాధవి ముత్యాల సుమతి మెట్టు అంకిత నల్లెంకి భారతి చిదుగుల్ల వైష్ణవి ముత్యాల సుజాత మరియు దేవాలయకమిటీ,ఉత్సవ కమిటీ, బ్రహ్మోత్సవాలకు సహకరిస్తున్న భక్తులు,గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికి ఆదర్శమని,బిఆర్ఎస్,బిజెపి నాయకులకు కులగణన పై మాట్లాడే నైతిక అర్హత లేదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

బుదవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో గల మహాదేవ్ ఫంక్షన్ హాల్ లో పరకాల టౌన్ మరియు పరకాల,నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి పాల్గొని,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ%ఉ% రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగణన పూర్తి చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్నీ ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలనీ,అలాగే కులగణనపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడా లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకం అని అన్నారు.రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహిస్తే.. కేసీఆర్,ఆయన కుటుంబం సహా ఆ పార్టీ నేతలు కొందరు వివరాలు ఇవ్వలేదని మండిపడ్డారు,వీరంతా ఎందుకు సర్వేలో వివరాలు నమోదు చేయలేదో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలే పాలకులు- ఇది ప్రజా పాలన ప్రజల ఆర్థిక అభివృద్ధికి చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 55 వేల పై చిలుకు ఉద్యోగాలు భర్తీ చేసామని,ఆర్టీసీ బస్సులల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ 5 లక్షల నుండి 10 లక్షలు వరకు పెంపు,గృహజ్యోతి పథకం,500 రూ వంట గ్యాస్,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, సన్న వడ్లకు 500 బోనస్,తదితర సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతూ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ క్రమశిక్షణతో ఆదాయ వనరులను సమకూర్చుకుంటూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలపై దృష్టి సాధించామన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని,నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు.ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ....కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన,ఎస్సీ వర్గీకరణ మరియు ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథకం తీసుకురావడం,ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ కాకుండా మన్మోహన్ సింగ్ ని ప్రధానిని చేసిన ఘనత సోనియా గాంధీ గారిది రాహుల్ గాంధీ ది అని,ఎన్నో పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఈసందర్భంగా చెప్పారు.రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,పేదల గుండె చప్పుడే కాంగ్రెస్ పార్టీ అని,పేదలను అన్ని విధాలుగా ఆదుకునే పార్టీయే హస్తం పార్టీ అని అన్నారు.ఈ సందర్భంగా కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ....రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి,విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు.గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఏకసభ్య కమిషన్ ఎస్సీ ల్లోని 59 ఉపకులాలను 3గ్రూపులుగా విభజించి 1:9:5 నిష్పత్తిలో రిజర్వేషన్లను అమలు చేస్తుందన్నారు.










# మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో..

## గ్రామస్థాయిబాలలపరిరక్షణ కమిటీ సమావేశం. పంచాయతీ కార్యదర్శి జి. గంగాధర్ యాదవ్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.





మహిళా సంక్షేమ శాఖ జిల్లాబాలలపరిరక్షణవిభాగం ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లాఇటిక్యాల,మండలం మునగాల గ్రామ జిల్లాపరిషత్ఉన్నతపాఠశాలఆవరణనందుగ్రామస్థాయిబాలలపరిరక్షణకమిటీసమావేశాన్నిపంచాయతీకార్యదర్శిజి.గంగాధర్ సారథ్యంలో ఏర్పాటుచేయడంజరిగింది. ఈ,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలల సంరక్షణ అధికారి జోగు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగాజోగురవిమాట్లాడుతూ, పిల్లల కోసంరాజ్యాంగంలోకొన్నిప్రత్యేకమైనహక్కులు కలిగి ఉన్నారని తెలియజేయడంజరిగింది. బాలలకు బాలల హక్కులు మరియు బాలల చట్టాల గురించి వాటియొక్కప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాలల హక్కులుఅనగా 1.జీవించే హక్కు ,2.రక్షణ పొందే హక్కు , 3.అభివృద్ధి చెందే హక్కు, 4.భాగస్వామ్య హక్కులగురించిఅవగాహనకల్పించడంజరిగింది. అదేవిధంగా బాలల చట్టాల పైన కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బాలల హక్కులను కాపాడాలని మరియు పిల్లలు యొక్క హక్కులను వారు పొందే విధంగాచూడాలని ఆయనతెలియచేశారు.పిల్లలు వారి హక్కులను స్వేచ్ఛగా అనుభవించే హక్కు ఉందని, కాబట్టి వారిహక్కులనుకాపాడాల్సినబాధ్యతప్రతిఒక్కరిపై ఉందని జోగు రవి తెలియజేయడం జరిగింది. బాలల కోసం కొన్ని చట్టాలు ఉన్నాయని కూడాఆయనతెలియజేశారు.బాల్య వివాహ నిరోధక చట్టంపైనకూడాఅవగాహనకల్పించడంజరిగింది. అమ్మాయికి కనీసం(18) సంవత్సరాలు పూర్తిగా నిండి ఉండాలి. మరియు అబ్బాయికి (21) సంవత్సరాలు పూర్తిగా నిండి ఉండాలి, బాల్యవివాహం ఎవరైనాచేసుకున్నట్లయితే, చేసినట్లయితే ఈ చట్టంప్రకారం(2)సంవత్సరాల వరకు జైలు శిక్ష లక్షరూపాయలజరిమానా విధిస్తామని ఆయన తెలియజేశారు. బాల్యవివాహాలను నిర్మూలించడం కోసం ప్రభుత్వం అందించే టటు వంటి సంక్షేమ పథకాలగురించి,మరియు బాల్య వివాహం చేసుకోవడం ద్వారా వచ్చే నష్టాలుసమస్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది. బాల్యవివాహంచేసుకోవడం ద్వారా జీవితంలో వచ్చే కష్టాలు నష్టాలు, భవిష్యత్తులో వచ్చే సమస్యల గురించి కూడా తెలియజేయడం జరిగింది. మరియు ప్రసవ సమయంలో వచ్చేఆరోగ్యసమస్యలుపుట్టబోయే పిల్లల్లో వచ్చే ఆరోగ్యసమస్యలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. అందరూ మంచిగా శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో మంచిగా రాణించాలని కోరడం జరిగింది. మీ యొక్క తల్లిదండ్రులకు కూడా మంచి పేరు తేవాలని మంచి క్రమశిక్షణతో మెడగాలని జోగు రవి తెలియజేయడం జరిగింది.బాలలపై లైంగిక వేధింపుల చట్టంప్రకారం అమ్మాయిలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే వారికి కనీసం (ఏడు) సంవత్సరాల వరకు జైలుశిక్ష ఉంటుందని తెలియజేయడంజరిగింది.పరిచయంలేనివ్యక్తులకు దూరంగా ఉండి మాట్లాడాలని మరియు వారుచెప్పేమాయమాటలు విని మోసపోవద్దని తెలియజేయడంజరిగింది. మరియు కౌమార దశలోవచ్చేశారీరక ,మానసిక వికాసంలో వచ్చే మార్పుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.విద్యార్థులందరూ కూడా క్రమం తప్పకుండా పాఠశాలకుహాజరుకావాలని కోరడం జరిగింది. బడి మానేసిన పిల్లలు ఎవరైనా ఉన్నట్లైతే పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలని కోరడం జరిగింది. 18 సంవత్సరాల లోపు పిల్లలను ఎవరైనా పని లో పెట్టుకున్నట్లైతే చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారం ప్రభుత్వం విధించే శిక్ష గురించికూడాఅవగాహన కల్పించడం జరిగింది.పిల్లలందరూ కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరడం జరిగింది.మనంఎప్పుడైతేపరిశుభ్రంగాఉంటామో అప్పుడే బాగా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియజేయడంజరిగింది. ప్రభుత్వం అమ్మాయిల కోసంప్రభుత్వంఅందించే ఉచిత విద్య, వసతి సౌకర్యాల గురించి తెలియజేయడంజరిగింది.ఎవరైనాపిల్లలుహింసలకువేధింపులకుఅవుతున్నట్లయితే వారి యొక్క సమస్యలను1098,100 టోల్ ఫ్రీ నెంబర్ద్వారా తెలియ చేయాలని చెప్పడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 24/7 పిల్లల రక్షణ కోసం పనిచేయడంజరుగుతుందని జోగు రవి తెలియజేయడం జరిగింది. 1098 కి కాల్ చేసినట్లయితే వివరాలను గోప్యంగా ఉంచుతామనిఈకార్యక్రమంలోతెలియజేయడంజరిగింది.ఈ కార్యక్రమంలోమహిళా సమైక్య అధికారి కురుమన్న , పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్ఐ సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు,ఉదయ్ కిరణ్, మహేశ్వరి, శంకరప్ప సుధారాణి, వెంకోజి, అంగన్వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు గ్రామ పెద్దలు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శివ తత్వం మోక్ష మార్గంలో శక్తివంతమైన సాధన

కొందుర్గులో వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడి పూజ



కొందుర్గు మండల కేంద్రంలోని వేణుగోపాల్ స్వగృహంలో గురుస్వామి శ్రీ శ్రీ శ్రీ కమ్మరి భూపాలాచారి ఆధ్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శివస్వాములు, గురుస్వాములు, శివభక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురుస్వామి భూపాలాచారి మాట్లాడుతూ, "శివ తత్వం మోక్ష మార్గంలో మహా శక్తివంతమైనది" అని తెలిపారు. శివపంచాక్షరీ మంత్రము లోనే పరమేశ్వరుని తత్త్వం దాగి ఉందని, నిత్య సాధన ద్వారానే శివ అనుగ్రహం లభిస్తుందని చెప్పారు."పాలలో నుండి నెయ్యిని పొందటానికి ఎంత కష్టపడాలో, భగవంతుని సాన్నిధ్యం పొందటానికి కూడా అంతే నిబద్ధత అవసరం" అని స్పష్టం చేశారు. పురాతన యుగాల్లో యోగులు, ఋషులు తపస్సు ద్వారా శివ దర్శన భాగ్యం పొందినట్లు వివరించారు.ఈ మహా పూజలో కోండి యాదయ్య, అంజి, నర్సింహులు, లింగం హరీష్, బుగ్గయ్య, వెంకట రాంరెడ్డి, యాదగిరి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులకు శుభాకాంక్షలు

కేవలం విద్యుత్ కార్మికుల క్షేమం కోసం ఏర్పడి 12/02/2025 నాటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక యూనియన్ 1104 యూనియన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




తెలంగాణ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ 1104 ప్రతిష్టాత్మకమైన యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భంగా విద్యుత్ కార్మికులు చౌటుప్పల్ డివిజన్ లోని చౌటుప్పల్, వలిగొండ ,పోచంపల్లి, రామన్నపేట సంస్థాన్ నారాయణపూర్ సెక్షన్లలో యూనియన్ జెండాలు ఎగరవేసి ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకున్నారుఏ విధమైన రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ,ఎటువంటి కులమతాలకు సంబంధం లేకుండా కేవలం కార్మిక శక్తిపై ఆధారపడి కార్మికుడి నాయకుడై నాయకుడే కార్మికుడై విద్యుత్ కార్మికుల క్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న ఏకైక యూనియన్ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఎంతో ఘనమైన చరిత్ర గల యూనియన్ ఏర్పడ్డ నాటి నుంచి 75 సంవత్సరాలలో ఎన్నో విజయాలను సాధిస్తూ కార్మికులకు క్షేమం కోసం అనునిత్యం పోరాడుతూ ఎన్నో మైలురాళ్లను అధిగమిస్తూ ఈరోజు విద్యుత్ శాఖలో 80% కార్మికులతో అగ్రగామి యూనియన్ గా నిలిచింది యూనియన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనియన్ లో భాగమైన ప్రతి విద్యుత్ కార్మికునికి హృదయపూర్వక శుభాకాంక్షలు చౌటుప్పల్ విద్యుత్ కార్యాలయం వద్ద డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ డివిజన్ కార్యదర్శి గంగుల సోమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి ఏ తిరుమలయ్య గారు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి,డివిజన్ అదనపు కార్యదర్శి అశోక్ డివిజన్ అదనపు కార్యదర్శి నోముల యాదయ్య డివిజన్ ట్రెజరర్ సురేష్ ,సబ్ డివిజన్ లీడర్ శ్రీరామ్ రెడ్డి సెక్షన్ లీడర్ సత్యనారాయణ, భిక్షం, సోమన్న,నాగరాజు, శ్రీశైలం, మహేష్, తదితరులు పాల్గొన్నారు

# స్టార్ ఉత్తమ అవార్డు అందుకున్న కోసం లింగయ్య

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల 108 అంబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటి కాసం లింగయ్య108 లో పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించడం వల్ల యాదాద్రి భువనగిరి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దీన్ ఈఎంఈ మహేష్ స్టార్ ఉత్తమ అవార్డు అందించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పైలెట్ వెంకటేష్ పైలెట్ అభిలాష్ ఈఎంటి విశ్వం పాల్గొన్నారు.



# మీసేవ కేంద్రాల ద్వారా పౌరులకు ఉత్తమ సేవలు అందాలని ఈ.డి.యం సందీప్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)







జిల్లాలో మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహణబుధవారం జిల్లాలోని మీసేవ కేంద్రాలను ఈడియం సందీప్ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పౌరులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ కేంద్రాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేయడం జరిగిందని, పౌరులు దగ్గర అదనపు చార్జీలు వసూలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించడం జరిగింది అన్నారు. మీసేవ కేంద్ర సేవలు అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వివరించినట్లు చెప్పారు. కార్యాలయ సిబ్బంది శశికాంత్ పాల్గొన్నారు.

# కళేబరాలకు తరలిస్తున్న గోవుల పట్టివేత.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 12,కొండమల్లేపల్లి.





కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింత చెట్టు తండా గ్రామ పరిధిలో గల జేత్య తండా నుండి మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో హనుమంతు, గణేష్, జహంగీర్, గణేష్ అనే వ్యక్తులు కొండమల్లేపల్లి చౌరస్తా మీదుగా బొలెరో వాహనంలో 10 గోవులను విచక్షణారహితంగా పడవేసి హైదరాబాదు కళేబరాలకు తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక చౌరస్తాలో పోలీసులు తనిఖీలు చేసి అట్టి గోవులు ఉన్న బొలెరో వాహనాన్ని పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అట్టి గోవులను వెల్దండ గోశాలకు తరలించినట్లు స్థానిక కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

# పాత బీర్లకు కొత్త రేటు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఫిబ్రవరి 11 నుంచి బీర్ల ధరలు పెరిగిన నేపథ్యంలో పాత స్టాక్‌నే కొత్త రేట్లకు అమ్ముతూ కొన్ని వైన్ షాపులు కస్టమర్లను మోసం చేస్తున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో మద్యం ధరలు పెరిగిన నేపథ్యంలో, కొత్త స్టాక్‌కు మాత్రమే ఈ రేట్లు వర్తించాల్సి ఉంది. అయితే,చాలా వైన్ షాపులు పాత బీర్లను కూడా పెరిగిన ధరలకే విక్రయిస్తున్నాయి.కస్టమర్లు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా, షాపుల యజమానులు స్పందించడం లేదు.పాత స్టాక్ %-% కొత్త ధర! ఫిబ్రవరి 11వ తేదీకి ముందు కొనుగోలు చేసిన బీరు బాటిళ్లను కూడా తాజా ఎంఆర్పి తో విక్రయిస్తున్నారు.బిల్లు లేకుండా అమ్మకం: చాలా చోట్ల బిల్లులు ఇవ్వకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారు.తయారీ తేదీ గందరగోళం: బాటిళ్లపై పాత తయారీ తేదీ ఉన్నా, వినియోగదారులకు చెప్పకుండా, ధర పెరిగిందని కొత్త రేట్లను విధిస్తున్నారు.ఎక్సైజ్ శాఖ నియమాల ప్రకారం, కొత్త ధరలు పాత స్టాక్‌పై వర్తించరాదు. కానీ దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కస్టమర్లు ఫిర్యాదు చేసినా, బహుళంగా స్పందన లేకపోవడం గమనార్హం.తయారీ తేదీని చెక్ చేసి కొనుగోలు చేయాలి.బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి.పాత స్టాక్‌కు కొత్త ధరలు విధిస్తే ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయాలి.సోషల్ మీడియాలో అవగాహన పెంచాలి.పాత బీర్లను కొత్త ధరలకు అమ్మడం పూర్తిగా అక్రమం. కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి. మీరు కూడా ఇలాంటి మోసపూరిత ప్రవర్తన ఎదుర్కొంటున్నారా? అయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయండి!

# శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలను హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం డివిజన్ లోని ఆయన కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శ్రీధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ రెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువా, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీధర్ రెడ్డి మున్ముందు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకుని ప్రజాసేవకు అంకితమవుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో సుభాష్ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల హరికిరణ్ పటేల్, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, కరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గురువా రెడ్డి, సత్తి రెడ్డి, నగేష్ రెడ్డి, రాజు చారి , నాగేంద్ర శ్యామ్, వెంకట్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ నియోజక వర్గం బి ఆర్ ఎస్ బూత్ కమిటీ సభ్యులకు

2025 డైరీ, క్యాలెండర్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఫిబ్రవరి:12



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం 2025 భారత రాష్ట్ర సమితి పక్షాన నాగార్జునసాగర్ నియోజకవర్గంలో బూత్ కమిటీ సభ్యులకు డైరీ, క్యాలెండర్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మరియు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు తాత్కాలికముగా నిలిపివేయడమైనది.

రైతులు ఎవరు సిసిఐకి పత్తి తీసుకురావద్దు.ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్




కరీంనగర్ జిల్లా జమ్మికుంట సమస్త పత్తి రైతు సోదరులకు తెలుయజేయునది ఏమనగా! తేది 10.02.2025 సోమవారం రోజున ఉదయము నుండి ఆధార్ సర్వర్ డౌన్ ఉండటము వలన సీ.సీ.ఐ (భారాతీయ పత్తి సంస్థ) వారిచే పత్తి కొనుగోలు చేయు సమయములో పత్తి రైతుకు ఆధార్ ప్రామాణికరణ కావడము లేదు.(ఆధార్ అతంటికేషన్) వ్యవసాయ మార్కెట్ యార్డ్ జమ్మికుంట నందు సీ.సీ.ఐ (భారతీయ పత్తి సంస్థ) వారిచే పత్తి కొనుగోళ్ళను తాత్కాలికముగా నిలిపివేయడమైనది. కావున ఇట్టి విషయమును రైతు సోదరులు గమనించి పత్తిని మార్కెట్ యార్డునకు మరియు జిన్నింగ్ మిల్లులకు పత్తి తీసుక రావద్దని విజ్ఞప్తి చేయడమైనది. తిరిగి ఆధార్ సర్వర్ పునరుద్ధరణ అయిన తరువాత ఎప్పుడు పత్తి కొనుగోళ్ళు చేయబడునో పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయబడును. ఇట్టి విషయమును రైతు సోదరులు అందరు గమనించి వ్యవసాయ మార్కెట్ కమిటికి సహకరించ వలసినదిగా మార్కెట్ చైర్మన్ తెలపడం జరిగింది.

# అఖండ భజనలో పాల్గొన్న పెబ్బేరు అయ్యప్ప స్వామి భజన బృందం

ప్రజా గొంతుక పెబ్బేరు:




పెబ్బేరు పట్టణ అయ్యప్ప స్వామి భజన బృందం పాలమూరు జిల్లా కేంద్రంలో అఖిలభారత అయ్యప్ప దీక్షప్రచార సమితి ఏర్పాటు చేసిన అఖండ భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భజన కార్యక్రమం ప్రత్యేకత ఇంటింటా భజన మన ఇంట్లో భజన కార్యక్రమంలి100 వ. వారంలి పురస్కరించుకొని ఆఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా నలుమూలల నుంచి అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని శరణు ఘోషతో, భక్తి కీర్తనలతో పాలమూరులో అయ్యప్ప నామ స్మరణం మారు మోగింది. ఈ కార్యక్రమంలో పెబ్బేరు అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు పాల్గొని 2 గంటలపాటు భజన కార్యక్రమం చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకులు రాజ్ దేశ్ పాండే గురు స్వామి చేతుల మీదుగా పెబ్బేరు భజన బృందానికి సన్మానం, మేమెంటు అందజేశారు. ఈ కార్యక్రమంలోరాజ్ దేశ్ పాండే గురు స్వామి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ కేంద్రంలో ప్రారంభమైనది.

# కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్( మహిళా పురుషుల) పోటీలను ఘనముగా నిర్వహించాలి

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి 12/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు 202 ఫిబ్రవరి 22 మరియు 23 వ తేదీలలో జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా %d% పురుషుల) పోటీల నిర్వహణపై ఫిబ్రవరి 12 బుధవారం న సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %d% పిఎం కవితా నాయుడు కార్పొరేట్ ఏరియా ఈ%d%ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు.ఈ సందర్భముగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %d% పిఎం కవితా నాయుడు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా %d% పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుంది అని, ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్లు తలపడుతాయని, కావున ఈ అథ్లెటిక్స్ ( మహిళా %d% పురుషుల) పోటీల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత కార్పొరేట్ ఏరియా ఈ%d%ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధి గా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ పాల్గొంటారని, మరియు ఈ కార్యక్రమంలో పాల్గొనే 10 బొగ్గు సంస్థల అథ్లెటిక్ క్రీడకారులు పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసి ఈ అథ్లెటిక్స్ ( మహిళా %d% పురుషుల) పోటీలను విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %d% పిఎం కవితా నాయుడు, జిఎం (ఈ%d%ఎం) సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు తో పాటు, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, ఏసిఎంఓ కే.నాగరాజు, ఎస్ఓ టు జిఎం (సెక్యూరిటీ) జే. వేణు మాధవ్, ఎస్ఈ(ఈ%d%ఎం) రామ శేషయ్య, మేనేజర్(ఫారెస్ట్రి) ఆర్.బి. డేవిడ్ అభిలాష్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, మరియు పర్సనల్, ఈ%d%ఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులు మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలి

లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు హరీష్ నాయక్
ప్రజా గొంతు క న్యూస్, (ఫిబ్రవరి 12) సూర్యాపేట:



మద్దిరాల మండలంలో అధికారుల అండతో అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను అడ్డుకోవాలని లంబాడి విద్యార్థి సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బానోతు హరీష్ నాయక్ డిమాండ్ చేశారు .బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. మద్దిరాల మండలం తూర్పు తండా గ్రామపంచాయతీ పరిధిలో అధికారులతో కలసి గ్రామ సర్పంచ్ కొంతమంది నాయకులు ఇసుకను తరలిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకునేలా చర్యలు తీసుకుంటుంటే మండల పరిధిలో మాత్రం అధికారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. ఇసుక రవాణా జరుగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టుగా వ్యవహరించడంలో అంతర్యం ఏమిటో ప్రజలకు తెలపాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాను అడ్డుకొని దాన్ని ప్రోత్సహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# వేద విజ్ఞాన సమితివారి ఆధ్వర్యంలో...

శివాలయాలకు పూజా సామాగ్రి పంపిణీ. గాయత్రి శ్రీనివాసులు.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబ గద్వాల జిల్లావడ్డేపల్లిమండలంలోనిశాంతినగర్,పట్టణంలోగలశ్రీసీతారాములవారిఆలయసమూహంలోగలశివాలయానికి మాఘమాసం పౌర్ణమి సందర్భంగా వేద విజ్ఞాన సమితివారిఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలో గల శివాలయాలకు పంపిణీ చేస్తున్న పూజా సామగ్రిని(ఆ సంస్థ తరపున) గో ప్రచారక సేవా సమితి అధ్యక్షులు గాయత్రి శ్రీనివాసులు చేతులమీదుగా(దేవాలయ పూజారి) సతీమణి సునీత భాస్కర్ శర్మ కు పూజసామాగ్రినిఅందచేయటంజరిగింది.అనంతరంవారుగోమాతను పూజించి తీర్థ, ప్రసాదాలుస్వీకరించారుఈకార్యక్రమంలోరామచంద్రుడు,అన్నపూర్ణ బుక్ స్టాల్ ఉమాదేవి రామకృష్ణ,షిర్డీసాయిస్వప్నరమేశ్,శివస్వాములు రామచారి,శివ, హర్షం వర్ధన,తదితరులుపాల్గొన్నారు.



# కులగణన సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసుఫ్(తబ్బు)
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వేపై సంచలన నిర్ణయం తీసుకున్నదని సర్వేలో పాల్గొనని వారికోసం మరోసారి అవకాశం ఇస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క తెలిపిన నేపథ్యంలో తెలంగాణ ప్రజలు కులగనన సర్వేను సద్వినియోగం చేసుకోవాలని 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ ఎండి.యూసఫ్(తబ్బు) తెలిపారు.సర్వేలో భాగంగా ఈనెల 16 నుంచి 28 వరకు వివరాలు ఇవ్వాలని సూచించారు సర్వేలో 3.1% మంది ప్రజలు పాల్గొనలేదని కొత్త సర్వేలో వారు వివరాలు ఇచ్చి రాష్ట్ర జనాభా లెక్కల్లో పేరు వచ్చేలా చూసుకోవాలని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కులగణన లో ప్రజలు పాల్గొనాలని ఎండి.యూసుఫ్(తబ్బు)విజ్ఞప్తి చేశారు.

# రాయల్ యూత్ సహకారంతో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ దగ్గర్లో వాసముంటున్న కడుపేద కుటుంబానికి చెందిన ఎండి బాబా తండ్రి గాలిబ్ కు వైద్య ఖర్చుల నిమిత్తం బంగారుగడ్డ కు చెందిన రాయల్ యూత్ నుండి అనారోగ్యంతో బాధపడుతున్న ఎండి బాబాకు చికిత్స నిమిత్తం 30 వేల రూపాయలు రాయల్ యూత్ కమిటీ సభ్యులు 20వ వార్డు కౌన్సిలర్ కౌన్సిలర్ చేతుల మీదుగా నగదు సహాయం చేయడం జరిగినదని యూత్ అద్యక్షులు ఎండి. యూనుస్ తెలిపారు. ఈ కార్యక్రమం రాయల్ యూత్ అధ్యక్షుడు యూనుస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్ మాట్లాడుతూ పేద మైనార్టీ వర్గాలకు సంబంధించిన బాబా సైకిల్ పంచర్ షాప్ నడుపుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్న సందర్భంలో అనారోగ్యం బారినపడి చికిత్స చేయించుకోవడంలో ఇబ్బంది పడుతున్న సందర్భంలో బాబాను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన రాయల్ యూత్ అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో చోటే బాయ్ షాది ఖానా చైర్మన్ షేక్ కరీం,ఎండి అబ్దుల్లా ఎజాజ్ పాషా ఇమ్రాన్ ఫరుద్దీన్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వెలుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లో గల వెలుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ ఉత్సవాల్లో సీనియర్ పాత్రికేయుడు ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకుడు బలిజ రాజారెడ్డి సామల రమేష్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సామల రమేష్, మున్సిపల్ మేనేజర్ చిట్యాల శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్ సామల గంగా నరసయ్య, చిన్న సాయబు, నరసయ్య, భాస్కర్, దశరథం వేణుగోపాల్, సురేష్, నరేష్, సత్యం, ఉయ్యాల నరసయ్య, పొట్ట లక్ష్మణ్, గురు మంతుల సత్తయ్య , మగ్గిడి వెంకటి, పసుల కృష్ణ ప్రసాద్, పేట అశోక్, పసుల చిన్నయ్య, దామ కొండయ్య, దేవదాస్, రాజు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.

**జ్యోతిర్లింగాల మహా పడిపూజ.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 12:**



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని స్థానిక శివాలయం( హరి హార మల్లికార్జున స్వామి దేవాలయం) లో శివపార్వతుల కల్యాణోత్సవం బుధవారం వైభవోపేత్తంగా జరిగింది. శివదీక్ష స్వీకరించిన శివగురు స్వామీ కొడకంచి స్వాతి గణేష్ గౌడ్ దంపతులు, శివ భక్తుడు వజ్జ వినోద రాజు దంపతుల ఆధ్వర్యంలో మహాదేవుడికి న్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం దేదీప్యమానంగా జరిగింది. ఆ తర్వాత ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ శివ గురుస్వామి వీరప్ప అలాగే రామాలయ పూజారి సాయిచంద్ ల పర్యవేక్షణలో ఈ పూజాది క్రతువులు జరిగాయి. ఈ పూజాధి కతృవులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, గురు పీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, గ్రామస్తులు శ్యాంసుందర్ గుప్తా, భాస్కర్ గుప్తా, వరగంటి సంతోశ్ కుమార్ రాధిక దంపతులు దేవాలయంలో పార్వతి పరమేశ్వరులను, అదేవిధంగా ప్రధాన ఆలయంలో మూలమూర్తి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు, శివమాల ధరించిన స్వాములకు తీర్థ ప్రసాదాలు అందజేసి, కల్యాణనికి తరలివచ్చిన స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం శివగురుస్వామి కొడకంచి గణేష్ గౌడ్, మినాజీపేట కుమార్, బీ. యాదగిరి, దేవందర్ గౌడ్, ఇసుగారి మల్లేష్, కూతడి వెంకటేష్, ఇసుగారి నర్సింలు, కాశి, ఆకుల గణేష్, దొడ్లే నాగార్జున, మహేందర్ స్వామి, నందిశ్వర్ గౌడ్, బీ. నాగరాజు గౌడ్, అనీల్ యాదవ్ మహిళా భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి

41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వర్గాలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని జిడబ్ల్యూఎంసి 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకోట్ల యాకూబ్ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ లోని వారి నివాసంలో బుధవారం ప్రజా గొంతుక న్యూస్ తో మాట్లాడుతూ,దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన నిర్వహించి బీసీలకు 42% రిజర్వేషన్ ఎన్నికల్లో కల్పిస్తున్నట్లు ప్రకటించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.ఎస్సీ వర్గీకరణ చేసి వారికి న్యాయం చేసిందన్నారు.ఎస్టీలకు కూడా అత్యంత వెనుకబడిన వర్గాలకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని పేర్కొన్నారు.ఎస్టీలు కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని సూచించారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.

# బృందావనం కాలనీ లో రోడ్డు నీటి డ్రైనేజీ సౌకర్యం కల్పించండి

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**





చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బృందావనం కాలనీ వలిగొండ రోడ్డు లో నీటి నల్ల కలెక్షన్లు డ్రైనేజీ మరియు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎమ్మార్వో కు మరియు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది గతంలో వాడుక భాషలో కేసీఆర్ కాలనీగా పిలవబడేది ఇప్పుడు బృందావనం కాలనీ గా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అన్నారు రిజిస్ట్రేషన్ నెంబర్ 67 ఆఫ్ 2025 ఈ కాలనీ స్థలాల పంపిణీ గత 25 సంవత్సరాల క్రితం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా కొన్ని కుటుంబాలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు కానీ వారి కనీస అవసరాలకు కాలు నీరు రోడ్లు డ్రైనేజీ సౌకర్యం లేక అనేక విధాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని కావున ఈ బృందావనం కాలనీవాసులు మీరు దయ తలచి వాటిని కల్పించాలని మనవి చేశారు ఈ కార్యక్రమంలో పి యాదయ్య ఎన్ నరేష్ రజని మారయ్య నవీన్ లక్ష్మి నారాయణ ఎం రాజు ఎం యశ్వంత్ జి శ్రీను ఏ నాగేష్ యాదయ్య జయమ్మ సందీప్ లింగస్వామి వెంకటేష్ సమీర్ తదితరులు పాల్గొన్నారు

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం.

## జ్యోతిర్లింగాల మహా పడిపూజ.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 12: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని స్థానిక శివాలయం( హరి హార మల్లికార్జున స్వామి దేవాలయం) లో శివపార్వతుల కల్యాణోత్సవం బుధవారం వైభవోపేత్తంగా జరిగింది. శివదీక్ష స్వీకరించిన శివగురు స్వామీ కొడకంచి స్వాతి గణేష్ గౌడ్ దంపతులు, శివ భక్తుడు వజ్జ వినోద రాజు దంపతుల ఆధ్వర్యంలో మహాదేవుడికి న్యాసపూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం దేదీప్యమానంగా జరిగింది. ఆ తర్వాత ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ శివ గురుస్వామి వీరప్ప అలాగే రామాలయ పూజారి సాయిచంద్ ల పర్యవేక్షణలో ఈ పూజాది క్రతువులు జరిగాయి. ఈ పూజాధి కతృవులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, శివంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, గురు పీఠం వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, జంగం వెంకటేష్, గ్రామస్తులు శ్యాంసుందర్ గుప్తా, భాస్కర్ గుప్తా, వరగంటి సంతోశ్ కుమార్ రాధిక దంపతులు దేవాలయంలో పార్వతి పరమేశ్వరులను, అదేవిధంగా ప్రధాన ఆలయంలో మూలమూర్తి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత భక్తులకు, శివమాల ధరించిన స్వాములకు తీర్థ ప్రసాదాలు అందజేసి, కల్యాణనికి తరలివచ్చిన స్వాములకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం శివగురుస్వామి కొడకంచి గణేష్ గౌడ్, మినాజీపేట కుమార్, బీ. యాదగిరి, దేవందర్ గౌడ్, ఇసుగారి మల్లేష్, కూతడి వెంకటేష్, ఇసుగారి నర్సింలు, కాశి, ఆకుల గణేష్, దొడ్లే నాగార్జున, మహేందర్ స్వామి, నందిశ్వర్ గౌడ్, బీ. నాగరాజు గౌడ్, అనీల్ యాదవ్ మహిళా భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







### భగలాముఖి అమ్మవారి దేవాలయంలో
## మాఘ శుద్ధ పౌర్ణమి ప్రత్యేక పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 12 : మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో దాతల సహకారంతో భగలాముఖి ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమై ప్రతినిత్యం భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో భగలాముఖి అమ్మవారి కి శుద్ధ మాఘ పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి మహా పూజలు నిర్వహించడం జరిగింది. అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్షి శాస్త్రు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని పీత వర్ణ, పీత వర్ణ పుష్పాలు, పిత వర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా ఆలంకరించి అమ్మవారికి అష్టోత్తర నామాలతో హరిద్రార్చన కార్యక్రమం నిర్వహించి అమ్మవారి అభిషేకం, మంగళహారతి,మంత్ర పుష్ప%శీ% కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తనను నమ్మిన భక్తుల ప్రతి బంధకాలను తొలగించే అమ్మవారి దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి తీర్థప్రదాయాలు స్వీకరించారు. అమ్మవారి పూజ అనంతరం వచ్చిన భక్తులకు హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ముగిసిన నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్
## బహుమతులు అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో మన జాతీయ క్రీడా హాకీ అయినప్పటికీ, భారతదేశంలో క్రికెట్ ఆటకు ఉన్నంత మక్కువ అంతా ఇంకా కాదు. చాలామంది యువత మన ఇండియన్ క్రికెటర్లకు ప్రాణమిచ్చే అభిమానులుగా ఉంటారని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం నిడదవెల్లి గ్రామంలో నిడదవెల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి క్రికెట్ పోటీలలో గెలుపొందిన కేశంపేట టీంకు, రన్నర్ ఆఫ్ గా నిలిచిన బొదునంపల్లి టీంకు బహుమతులు అందజేశారు. క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ మనదేశంలో జాతీయ క్రీడ కన్నా కూడా ఎక్కువ మంది అభిమానులు కలిగిన ఏకైక క్రీడా క్రికెట్ అంటూ, పట్టుదలగా ప్రాక్టీస్ చేసి ఏదైనా సాధ్యమే, మండల స్థాయి నుండి క్రీడాకారులు జాతీయ స్థాయి వరకు ఎదగాలని, క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన ప్రోత్సాహం ఉంటుందని, కృషి పట్టుదల ఉంటే క్రికెట్ క్రీడలో అద్భుతంగా రాణించవచ్చని, మంచి టెక్నిక్ కలిగిన ఆట క్రికెట్ అని అన్నారు. యువత నిరంతరం సాధన చేస్తూ ఉంటే క్రికెట్ ఆటలో అద్భుతాలు సృష్టించవచ్చని, మంచి ఆటగాలుగా రాణించి తమ కుటుంబానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్, నిడదవెల్లి మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య,పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బుజ్జి రాంచందర్ నాయక్, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కీ"శే " ఆకుల రుక్కమ శ్రీరాములు జ్ఞాపకర్థం వారి వారసులు ఆకులవెంకటేష్ , శ్రీశైలం నిర్వహించారు వారితో పాటు ఆర్గనైజర్స్ ఫైజాన్, వెంకటేష్, మహేష్, భారత్ శివ, రామాంజన్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

### ఆక్రమణలు తొలగించిన
## మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 12 (ప్రజాగొంతుక): మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు చోట్ల రహదారుల పక్కన అక్రమంగా ఏర్పాటు చేసిన ఎన్క్రోచ్మెంట్లను ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తొలగించారు. మియాపూర్ మెట్రో నుంచి మియాపూర్ ఎక్స్ రోడ్డు వరకు, బాచుపల్లి రోడ్డులో, ఆల్విన్ రోడ్డులో రహదారి పక్కన ఫుట్పాత్పై ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించారు. ఆయా రహదారుల్లో వాహనదారులకు ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.




## మియాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలి



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 12 (ప్రజాగొంతుక): మియాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని మంగళవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో కాలనీలు విస్తరిస్తున్నందున డ్రైనేజీ, తాగునీటి విస్తరణ ,వీధి దీపాల ఏర్పాటు, సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణం పరంగా సహకరించాలని కోరారు. శేరిలింగపల్లి నియోజకవర్గంలో పీఏసీ ఛైర్మెన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షునిగా మట్టి బాలరాజ్



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా తమ్మడపల్లి గ్రామానికి చెందిన మట్టి బాలరాజ్ ఎన్నికయ్యారు, అనంతరం మట్టి బాలరాజ్ మాట్లాడుతూ నా ఎన్నిక సహకరించిన జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరిప్రతాప్ రెడ్డికి, బచ్చన్నపేటమండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డికి, కాంగ్రెస్ కార్యకర్తలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తీసుకొచ్చి పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శిగా దాచేపల్లి రాజయ్య



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన దాచేపల్లి రాజయ్యను బచ్చన్నపేట మండల కార్యదర్శిగా నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మంగళవారం రోజున తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శిగా నియమితమైన దాచేపల్లి రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నన్ను గుర్తించి సెక్రటరీగా (కార్యదర్శి) నియమించినందుకు జనగామ డి సి సి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న లకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికలలో చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి కష్టపడతామని తెలియజేశారు.



## మేకల ఉపేందర్ రెడ్డి కి సన్మానం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ట్రెజరర్ గా నియమితమైన మేకల ఉపేందర్ రెడ్డిని పోచన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేకల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి ఇచ్చినందుకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్నకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా కొడవటూరు దేవస్థానం డైరెక్టర్ ఈర్ల శివరాములు ,బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల మహేందర్, గ్రామ ఉపాధ్యక్షుడు నర్మెట బాలరాజు, ఉపాధ్యక్షుడు నర్సింగ్ గా ఎల్లేష్, పోచన్నపేట యూత్ అధ్యక్షుడు శ్రీపతి అనిల్ ,సీనియర్ నాయకులు రామిని మదన్మోహన్, సంఘముల మల్లేష్ కోక్కలకొండ బాబు, కోక్కలకొండ లింగం తదితరులు పాల్గొన్నారు.



### శానగొండ గ్రామంలో పోలీసులు
## మీ కోసం కమ్యూనిటీ అవగాహన..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శానగొండ గ్రామంలో పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు, సైబర్ క్రైమ్, షీ టీం, రాబోయే ఎలక్షన్స్ గురించి, డైల్ 100, బాల్య వివాహాలు గంజాయి మరియు మత్తు పదార్థాల నియంత్రణ త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ పై అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహి0చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో గంజాయి లేదా మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించ బడుతోంది. ఇలాంటి సామాజిక సమస్యల్ని రూపుమాపడంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, నకిలీ విత్తనాలు రవాణా, ఐడి లిక్కర్ వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరినైనా గమనిస్తే, వెంటనే 100 నెంబర్ కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అన్నారు.మహిళలపై నేరాలను మరియు సైబర్ క్రైమ్ వంటి నేరాలను ఎట్టి పరిస్థితిలో సహించేది లేదని అలాగే ప్రతి గ్రామంలోని ఇంపార్టెంట్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు.గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, ఐడి లిక్కర్ సరఫరా, ఉత్పత్తి చేసిన వారిపై ఉక్కుపాదం మోపి వారి మీద షీట్లు కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.